క్లుప్తంగా

5 నుంచి ఇంటర్ ప్రాక్టికల్స్


మాట్లాడుతున్న ఆర్ఐవో జీవీ ప్రభాకర్‌రెడ్డి

తిరుపతి ఎడ్యుకేషన్: ఇంటర్మీడియెట్ ప్రయోగ పరీక్షల నిర్వాహణకు పటిష్ట ఏర్పాట్లు చేపట్టినట్లు ఆర్ఐవో జీవీ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన తిరుపతిలోని ఎస్వీ జూనియర్ కళాశాలలో ప్రయోగ పరీక్షలపై సీఎస్‌లు, డీవోలతో సమీక్షించారు. ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. ఫిబ్రవరి 5 నుంచి 20వ తేదీ వరకు జరగనున్న పరీక్షలకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించాలన్నారు. 5వ తేదీన ఒకేషనల్ విద్యార్థులకు, 11వ తేదీన జనరల్ విద్యార్థులకు ప్రయోగ పరీక్షలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. జిల్లాలో 138 కేంద్రాల్లో 22,454 మంది విద్యార్థులు హాజరు కానున్నట్లు తెలిపారు. ప్రతి స్పెల్ ఐదు రోజులపాటు ఉంటుందని, విధులు కేటాయించిన ప్రతిఒక్కరూ హాజరు కావాలని కోరారు. ఫిబ్రవరి 2వ తేదీన నైతికత, మానవీయ విలువల పరీక్ష, 3వ తేదీన పర్యావరణ విద్య పరీక్షాలు ఉంటాయన్నారు. ఈ సమీక్షలో ప్రత్యేకాధికారి విశ్వనాథనాయక్, డీఈసీ సభ్యులు రఘపతి, డాక్టర్ గోపాల్‌రెడ్డి, తులసీ రామిరెడ్డి, ఒకేషనల్ డీఈసీ బాబు పాల్గొన్నారు.

స్టాండర్డ్స్..లేబులింగ్‌తో శక్తి ఆదా

ఏర్పేడు : స్టాండర్స్, లేబులింగ్ ద్వారా శక్తిని ఆదా చేయవచ్చని ఐఐటీ తిరుపతి డైరెక్టర్ కేఎన్ సత్యనారాయణ తెలిపారు. మంగళవారం మండలంలోని ఐఐటీ తిరుపతి ప్రాంగణంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎనర్జీ కన్జర్వేషన్ మిషన్ (ఏపీఎస్ఈసీఎం), సిరి ఎక్సర్జీ సహకారంతో ప్రమాణాలు, లేబులింగ్‌పై శిక్షణ కార్యక్రమం నిర్వ హించారు. డైరెక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ శక్తి ఆదా ప్రాముఖ్యత, ఎలక్ట్రికల్ ఉపకరణాల ప్రమాణాలు, లేబులింగ్‌పై అవగాహన, జ్ఞానాన్ని అందించడం లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. వివిధ రంగాల్లో ఇంధనం-సమర్థవంతమైన పద్ధతులు, సాంకేతికత అవలంబించాల్సి అవసరాలను తెలిపారు. కార్యక్రమానికి సుమారు 220 మంది విద్యార్థులతోపాటు ఏపీఎస్ఈసీ నిపుణులు మధు,దామోదర్,సుబ్రమణ్యంహాజరయ్యారు.

ఆదిమూలం వ్యాఖ్యలపై ఆగ్రహం


పిచ్చాటూరు : విలేకర్లతో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నేతలు


వరదయ్యపాళెంలో దిష్టి బొమ్మ దహనం చేస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

పిచ్చాటూరు : ఎమ్మెల్యే ఆదిమూలం అనవసర రాద్ధాంతం చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం పిచ్చాటూరులో వారు విలేకర్లతో మాట్లాడారు. సింగిల్‌విండో చైర్మన్ కేటీ హరిశ్చంద్రారెడ్డి మాట్లాడుతూ రెండు పర్యాయాలు ఎమ్మెల్యే టికెట్ ఇప్పించిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపై ఆదిమూలం అనుచిత వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు. ఇసుక, గ్రావెల్ తవ్వుకుపోయారని ఆరోపించడం దిగజారుడు మాటలని విమర్శించారు. గత పదేళ్లుగా పలుమార్లు వైఎస్సార్‌సీపీ కార్యకర్తలతో మంత్రి పెద్దిరెడ్డి ఇంటి వద్ద సమావేశాలు నిర్వహించిన విషయం మర్చిపోవడం సరికాదన్నారు. తిరుపతిలో జరిగిన ఆత్మీయ సభకు ప్రస్తుత సత్యవేడు నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి ఆహ్వానించేందుకు ఆదిమూలం ఇంటికి వెళితే ముఖం చాటేయడమే కాకుండా కార్యకర్తలు డబ్బుల కోసం వెళ్లారని వ్యాఖ్యానించడం అన్యాయమని మండిపడ్డారు. ఎమ్మెల్యే ఆదిమూలం ఆరోపించినట్లు నియోజకవర్గంలో అధికారుల బదిలీలపై మంత్రి పెద్దిరెడ్డి ఏనాడూ జోక్యం చేసుకోలేదని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నియమించిన సమన్వయకర్త గురుమూర్తికి పూర్తిస్థాయిలో అండగా ఉంటామని తెలిపారు. ఆదిమూలానికి దమ్ముంటే టీడీపీ టికెట్ తెచ్చుకుని పోటీ చేసి గెలవాలని సవాల్ విసిరారు. చంద్రబాబు ట్రాప్‌లో పడి నోటికొచ్చినట్లు మాట్లాడితే చూస్తూ సహించే ప్రసక్తే లేదన్నారు.

ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దహనం

నారా లోకేష్‌తో ఎమ్మెల్యే ఆదిమూలం, ఆయన కుమారుడు సుమన్ భేటీ అయిన ఫొటోలను మంగళవారం సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. దీనిపై వైఎస్సార్‌సీపీ శ్రేణులు మండిపడ్డాయి. దళిత ద్రోహి ఆదిమూలం అంటూ జాతీయ రహదారిపై ఎమ్మెల్యే దిష్టిబొమ్మను దహనం చేశాయి. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కేవీ భాస్కర్‌నాయుడు మాట్లాడుతూ ఆదిమూలం గెలుపుకోసం అహర్నిశలు శ్రమించిన కార్యకర్తలను డబ్బు కోసం సమావేశానికి వెళ్లారని అవమానించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుణ్యాన రెండు సార్లు ఎమ్మెల్యేగా పనిచేశారని, మూడోసారి ఎంపీగా అవకాశం కల్పించాలని చూస్తే పార్టీపై బురదజల్లేందుకు యత్నిస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కేవీ అపరంజి రాజు, టౌన్ సర్పంచ్ కేజీ రోస్ రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ తొప్పయ్య, వైఎస్సార్‌టీయూసీ మండల అధ్యక్షుడు మునిరాజా, ఎంపీటీసీ సభ్యులు వేలు, రమేష్ రాజు, సింగిల్ విండో డైరెక్టర్ ప్రతాప్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పాలపద్మనాభం, స్థానిక నేతలు కిరణ్‌కుమార్ నాయుడు, పాండియన్, చంద్రశేఖర్ రెడ్డి, శేషన్, గజేంద్ర, రాజా, శేఖర్ రెడ్డి, ఆర్ఎస్ రాజు, మోహన్, రాజగోపాల్ రెడ్డి, సతీష్, శోభన్ పాల్గొన్నారు.

ఆరోపణలు సహించం

బుచ్చినాయుడుకండ్రిగ : మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపై అసత్య ఆరోపణలు చేస్తే సహించమని, తగిన బుద్ధి చెబుతామని వైఎస్సార్‌సీపీ నేతలు హెచ్చరించారు. మంగళవారం బీఎన్ కండ్రిగలో వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే టికెట్ రాలేదని నోటికొచ్చినట్లు మాట్లాడితే సహించే ప్రసక్తే లేదన్నారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిమూలం దిష్టబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మణినాయుడు, నేతలు జొన్నలగోపాల్‌రెడ్డి, రవిరెడ్డి, గురవయ్య, గురునాథం, సాయినాయుడు, ప్రసాద్‌పాల్, అమరలింగయ్య, ప్రసాద్, సాంబయ్య పాల్గొన్నారు.

అనుచితంగా మాట్లాడితే సహించం

నాగలాపురం : వైఎస్సార్‌సీపీ టికెట్ ఇప్పించి.. ఎమ్మెల్యేగా గెలిపించిన మంత్రి పెద్దిరెడ్డిపై ఆదిమూలం అనుచిత వ్యాఖ్యలు చేయడం దారుణమని పార్టీ నేతలు మండిపడ్డారు. మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలో పార్టీ నేతలు సమావేశం నిర్వహించారు. అపరంజిరాజు మాట్లాడుతూ ఆదిమూలం విశ్వాసం లేకుండా టీడీపీకి అమ్ముడుపోయారని ఆరోపించారు. దళితులకు జిల్లాలో పెద్ద దిక్కుగా ఉన్న మంత్రి పెద్దిరెడ్డిని విమర్శించే స్థాయి ఆదిమూలానికి లేదని స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని మొత్తం క్యాడర్ అంతా జగనన్న ఎంపిక చేసిన గురుమూర్తి వెంటే నడుస్తుందని స్పష్టం చేశారు.

భగ్గుమన్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

వరదయ్యపాళెం : ఎమ్మెల్యేగా రెండు పర్యాయాలు అవకాశం కల్పించిన వైఎస్సార్‌సీపీని విమర్శిస్తే ఆదిమూలానికి పుట్టగతులు ఉండవని పార్టీ మండల కన్వీనర్ దయాకర్‌రెడ్డి మండిపడ్డారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఏళ్ల తరబడి వెంట తిరిగిన కార్యకర్తలకు కనీస సమాచాం ఇవ్వకుండా టీడీపీ కుమ్మక్కు కావడం విశ్వాసఘాతుకమని విమర్శించారు. అనంతరం బస్టాండ్ ఆవరణలో ఎమ్మెల్యే ఆదిమూలం దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు దామోదర్‌రెడ్డి, రాష్ట్ర దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ తిలక్‌బాబు, సింగిల్ విండో చైర్మన్ హరిబాబురెడ్డి, కవిత, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు పాల సుబ్రమణ్యం రెడ్డి, మండల ప్రచార కార్యదర్శి చిలమత్తూరు భాస్కర్‌రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు చంద్రారెడ్డి, బీసీ సెల్ కన్వీనర్ వీరభద్రం, కో-ఆప్షన్ సభ్యుడు సిద్ధిక్ పాల్గొన్నారు.


పిచ్చాటూరులో జాతీయ రహదారిపై ఆదిమూలం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కార్యకర్తలు


నాగలాపురం : సమావేశంలో మాట్లాడుతున్న అపరంజిరాజు


వరదయ్యపాళెం : మాట్లాడుతున్న దయాకర్‌రెడ్డి

వివాదమైన సినిమా షూటింగ్

తిరుపతి క్రైమ్: ఆధ్యాత్మిక నగరంలో తాజాగా ధనుష్, శేఖర్ కమ్ముల కాంబినేషన్లో సినిమా తెరకెక్కుతోంది. ఇదే సినిమాలో అక్కినేని నాగార్జున ప్రత్యేక పాత్రలో పోషించారని చెప్తున్నారు. ఇటీవలే పూజా కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ జరుపుకుంటోంది. అయితే ఈ సినిమా రెండు రోజుల షెడ్యూల్ తిరుపతిలో జరిపే విధంగా చిత్ర బృందం ముందస్తు అనుమతులు తీసుకుంది. మంగళవారం ఉదయం అలిపిరిలో షూటింగ్ చేపట్టగా..భారీ ట్రాఫిక్ జామ్ నెలకొంది. వెంటనే పోలీసులు రంగంలోకి దిగి ట్రాఫిక్ సమస్యని క్లియర్ చేశారు. అయితే మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు శ్రీ గోవిందరాజ స్వామి ఆలయం వద్ద షూటింగ్ నిర్వహించారు. అదే క్రమంలో ఓ మీడియా ప్రతినిధిపై చిత్ర బృంద్రం దాడికి యత్నించింది. దీంతో మీడియా ప్రతినిధులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కెమెరామన్ పురుషోత్తం తమకు రక్షణ కల్పించాలని పోలీసులను ఆశ్రయించారు. ట్రాఫిక్, భక్తుల సమస్య నేపథ్యంలో చిత్ర బృందం షూటింగ్‌కు ఇచ్చిన అనుమతులు పోలీస్‌శాఖ రద్దు చేసినట్లు సమాచారం.

అక్రమ కేసుల కొట్టివేత

రేణిగుంట : గత టీడీపీ ప్రభుత్వం అక్రమంగా వైఎస్సార్‌సీపీ నేతలపై పెట్టిన కేసులను మంగళవారం తిరుపతి కోర్టు కొట్టివేసింది. వివరాలు.. గాజులమండ్యం పారిశ్రామికవాడ సమీపంలో ఆరేళ్ల కిందట ప్రజాభీష్టానికి వ్యతిరేకంగా డంపింగ్‌యార్డ్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. వ్యతిరేకించిన గ్రామస్తులకు వైఎస్సార్‌సీపీ నేతలు అండగా నిలిచారు. ప్రజాపక్షాన పోరాడి డంపింగ్ యార్డును అడ్డుకున్నారు. దీంతో కక్ష పెంచుకున్న టీడీపీ నేతలు అక్రమంగా 11 మంది నేతపై కేసులు నమోదు చేయించారు. ఈ క్రమంలో కేసులో నిందితులుగా టీడీపీ నేతలు ఇరికించిన ఎంపీపీ హరిప్రసాద్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు గంగారి రమేష్, ఎంపీటీసీ సభ్యులు జువ్వల ధనంజయరెడ్డి, బుడమల వెంకటరమణారెడ్డి, జువ్వల దయాకర్‌రెడ్డి, అవిలాల హరిరెడ్డి, సిద్దాగుంట సుధాకర్‌రెడ్డి, హరినాథ్‌యాదవ్, రవి, బెనర్జీ సంతోషం వ్యక్తం చేశారు.

ప్రజా సేవకే పునరంకితం




సంక్షేమ బోర్డు ఆవిష్కరిస్తున్న తుడా చైర్మన్ మోహిత్‌రెడ్డి , వల్లివేడులో పార్టీ జెండా ఎగురవేస్తున్న మోహిత్‌రెడ్డి

పాకాల : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్ఫూర్తితో ప్రజాసేవకే పునరంకితం కావాలని తుడా చైర్మన్, వైఎస్సార్‌సీపీ చంద్రగిరి నియోజకవర్గ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని దామలచెరువు, పదిపుట్లబైలు, పేరసానిపల్లె, వల్లివేడు, రమణయ్యగారిపల్లె పంచాయతీల్లో నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయా సచివాలయాల్లో సంక్షేమ బోర్డులు ఆవిష్కరించారు. పార్టీ జెండాలను ఎగురవేశారు. మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి కుటుంబానికీ సంక్షేమ ఫలాలు అందించిన ఘనత సీఎం జగనన్నకే దక్కుతుందన్నారు. ముస్లింలకు 4శాతం రిజర్వేషన్లు కల్పించి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి మైనారిటీలకు వరమిచ్చారని తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గంలోని ప్రజలకు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అందించిన సేవలు అభినందనీయమన్నారు. కరోనాకు భయపడి అందరూ ఇంటికే పరిమితమైన రోజుల్లో ఎమ్మెల్యే చెవిరెడ్డి మన ప్రజలకు అండగా నిలవాలని సొంత నిధులు వెచ్చించారని వెల్లడించారు. అలాగే సంక్రాంతి కానుక, రంజాన్ తోఫా, క్రిస్మస్ కానుక పేరుతో ప్రతి కుటుంబానికీ బిడ్డగా మారిపోయారని వివరించారు. ఆయన బాటలోనే నడుస్తూ తన జీవితాన్ని ప్రజా సేవకు అంకితం చేస్తానని స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు తనని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎస్ఆర్ జయదేవ్‌నాయుడు, ఎంపీపీ లోకనాథం, కన్వీనర్ నంగా నరేష్‌రెడ్డి, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ వల్లివేడు విక్రమ్‌రెడ్డి, జేసీఎస్ జిల్లా కో-ఆర్డినేటర్ వెంకటనారాయణరెడ్డి, స్టేట్ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ రఘుపతి, వైస్ ఎంపీపీ నాగూర్‌బీ, సర్పంచులు సునీత, నాని, బుజ్జమ్మ, శాంతి, నాగరాజా, ఎంపీటీసీ సభ్యులు గౌతమి, మధు, విజయ్‌సారథిరెడ్డి, చొక్కారెడ్డి జగదీశ్వర్‌రెడ్డి, ఖాజామస్తాన్, రహీం, ఇమ్రాన్, జ్యోతిప్రసాద్‌రెడ్డి, హరిప్రసాద్ రెడ్డి, హసీనా, రఘునాథరెడ్డి, అల్తాఫ్, రాజారామ్‌నాయుడు, మధార్‌బాయ్ పాల్గొన్నారు.

క్రీడలతో ఉన్నత భవిత

కేవీబీపురం : క్రీడలతో యువతకు ఉన్నత భవిష్యత్ ఉంటుందని వైఎస్సార్‌సీపీ సత్యవేడు నియోజకవర్గ సమన్వయకర్త, ఎంపీ గురుమూర్తి తెలిపారు. మంగళవారం కేవీబీపురంలో ఆడుదాం ఆంధ్ర పోటీల్లో నియోజకవర్గ స్థాయి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఎంపీ మాట్లాడుతూ గ్రామీణ యువతో క్రీడా నైపుణ్యాలను వెలికి తీసేందుకే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆడుదాం ఆంధ్ర పోటీలకు శ్రీకారం చుట్టారని వెల్లడించారు. అనంతరం క్రికెట్, కబడ్డీలో సత్తా చాటిన పెరిందేశం, కేజీ బీవీ క్రీడాకారులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రామచంద్ర, తహసీల్దార్ శ్రీదేవి, జెడ్పీటీసీ సభ్యులు మునెమ్మ, స్థానిక నేతలు నందకుమార్, లాల్‌బాబుయాదవ్, ధనుంజయరెడ్డి పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లాలో సీఐలకు స్థానచలనం

చిత్తూరు అర్బన్: చిత్తూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్లకు పోస్టింగ్ ఇస్తూ అనంతపురం రేంజ్ డీఐజీ అమ్మిరెడ్డి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. అనంతపురం వీఆర్‌లో ఉన్న పి.సుబ్బరామిరెడ్డిని నగరికి, ఎం.రాజగోపాల్‌ను పాకాలకు, నగరిలో పనిచేస్తున్న శ్రీనివాసంతిని చిత్తూరు వీఆర్‌కు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే తిరుపతి జిల్లాలో గూడూరు టూటౌన్‌లో పనిచేస్తున్న వెంకంటేశ్వరరావును గుంటూరు వీఆర్‌కు, గుంటూరు వీఆర్‌లో పనిచేస్తున్న రవికిరణ్‌ను గూడురు టూటౌన్‌కు బదిలీ చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ఉద్యోగ కల్పనే ధ్యేయం


సదస్సు వేదికపై అతిథులు, పలు పరిశ్రమల ప్రతినిధులు


హాజరైన వర్సిటీ విద్యార్థులు

తిరుపతి సిటీ: విద్యార్థులకు ఉపాధి, ఉద్యోగ కల్పనే ధ్యేయంగా వర్సిటీ పనిచేస్తోందని ఎస్వీయూ వీసీ వీ.శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఎస్వీయూ శ్రీనివాస ఆడిటోరియంలో ఇన్‌స్టిట్యూషన్స్ ఇన్నోవేషన్ కౌన్సిల్ రుసా, ఎస్వీయూ రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ ఫౌండేషన్, ఏపీ టెక్నాలజీ కంపెనీల సంయుక్త ఆధ్వర్యంలో మీట్ ది ఇండస్ట్రీ అనే అంశంపై జరిగిన జాతీయ సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. వర్సిటీలో కోర్సులు పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఉపాధి కల్పనే ధ్యేయంగా స్కిల్ డెవలప్‌మెంట్‌లో శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. అందులో భాగంగానే పలు పారిశ్రామిక రంగ నిపుణులతో జాతీయ సదస్సును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌తో పాటు అధునాతన టెక్నాలజీలోని పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడమే తమ లక్ష్యమన్నారు. తిరుపతిలో 30 ఐటీ, 20 ఎలక్ట్రానిక్ కంపెనీలు ఉన్నాయని, పదివేలకు పైగా ఉద్యోగావకాశాలు పొందే అవకాశం ఉందన్నారు. అనంతరం వర్సిటీలో ఏంబీఏ, ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులు నేరుగా సదస్సుకు హాజరైన పారిశ్రామిక నిపుణులతో ఉద్యోగ అవకాశాలు, స్కిల్ డెవలప్‌మెంట్‌పై సందేహాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇన్నోవేషన్‌లో ప్రతిభ చూపిన పలు స్టార్టప్ కంపెనీలకు అవార్డులు అందజేశారు. రిజిస్ట్రార్ హుస్సేన్, డీన్ విజయ భాస్కర్‌రావు, రుసా సీఈఓ వంశీకృష్ణరాయల, పీ.లక్ష్మీ, మోహన్‌క్రిష్ణ, పాల్గొన్నారు.

నిరంతర ప్రజాసేవకుడు మంత్రి పెద్దిరెడ్డి


బియ్యపు మధుసూదన్‌రెడ్డి, ఎమ్మెల్యే, శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తి: మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రజాసేవలోనే నిరంతం ఉంటారని, తన సంపాదనలో 30శాతాన్ని జనం కోసమే వినియోగిస్తుంటారని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి తెలిపారు. మంగళవారం పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. పెద్దిరెడ్డి రాజకీయ అనుభవమంత వయసులేని, కనీసం కౌన్సిలర్‌గా కూడా గెలవని బొజ్జల సుధీర్‌రెడ్డికి ఆయనను విమర్శించే స్థాయి లేదని స్పష్టం చేశారు. జీవితంలో బొజ్జల కుటుంబం ఒక్కరికి కూడా సాయం చేసిన దాఖలాలు లేవన్నారు. పెద్దిరెడ్డి ప్రజాసేవకు సొంత నిధులు వెచ్చిస్తే, సుధీర్‌రెడ్డి తన తండ్రి మంత్రిగా ఉన్న సమయంలో హైదరాబాద్‌లో ఆస్తులు కూడబెట్టుకున్నాడని ఆరోపించారు. జిల్లాలో ఎర్రచందనం స్మగ్లింగ్ పేరు చెబితే గుర్తుకు వచ్చే పేరు సుధీర్‌రెడ్డే అని, తండ్రి అటవీశాఖ మంత్రిగా ఉన్న సమయంలో ఎర్రచందనం వ్యాపారం చేసే కోట్లాది రూపాయలు వెనకేసుకున్నాడని వెల్లడించారు. నియోజకవర్గస్థాయి లేని నీవు రాష్ట్రస్థాయి నాయకుడైె మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని విమర్శిస్తావా అని మండిపడ్డారు. మూడు జిల్లాల ఎమ్మెల్యేలను గెలిపించుకునే బాధ్యతను మంత్రి పెద్దిరెడ్డికి ముఖ్యమంత్రి అప్పగించారని తెలిపారు. మా పార్టీలో అభ్యర్థులు ఎవరు అనేది సీఎం జగనన్న చూసుకుంటారని నువ్వు చెప్పే వారిని తీసుకోవాల్సిన అవసరం మాకు లేదన్నారు. మీరు తిరుపతిలోని వకుళమాత కొండ రాళ్లను అమ్ముకుని బతికితే, మంత్రి పెద్దిరెడ్డి మాత్రం వకుళమాత ఆలయ గోపురాలను బంగారుతో నిర్మించారని వివరించారు. కేరళ వెళ్లలేని భక్తులకోసం అయ్యప్ప ఆలయాన్ని నిర్మించారన్నారు. మీ తండ్రి గోపాలకృష్ణారెడ్డి జీవించే ఉంటే మంత్రి పెద్దిరెడ్డి గొప్పతనం గురించి వివరించేవారని చెప్పారు. ప్రజలు కష్టాల్లో ఉంటే పట్టించుకోకుండా, ఎన్నికల సమయంలో మాట్లాడడం చూస్తుంటే విడ్డూరంగా ఉందన్నారు. టీడీపీలో ఆదిమూలాన్ని వాడుకుని వదిలేస్తే మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాజకీయ భిక్ష పెట్టారని తెలిపారు. ఆ విషయాన్ని మరచిపోయి నారా లోకేష్ డైరెక్షన్‌లో మంత్రి పెద్దిరెడ్డిపై విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కంటే పెద్దదైన ఎంపీ టికెట్ ఇచ్చి గౌరవిస్తే, విశ్వాసం లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఎస్సీ నేత, మాజీ ఎంపీ శివప్రసాద్‌ను టీడీపీకి దూరం చేసింది బొజ్జల గోపాలకృష్ణారెడ్డి అని వివరించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దళితులకు అనేక పదవులు ఇచ్చారని తెలిపారు. అయితే బొజ్జల సుధీర్‌రెడ్డి మాత్రం ఎస్సీలకు అన్యాయం జరుగుతోందని గగ్గోలు పెట్టడం చూస్తూంటే హాస్యాస్పదంగా ఉందని వెల్లడించారు.

వైఎస్సార్‌సీపీలో కమిటీల నియామకం

తిరుపతి అర్బన్: జిల్లాస్థాయిలో వివిధ కమిటీలను ఏర్పాటు చేస్తూ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు మొత్తం 17 కమిటీలకు గాను 436 మందికి వివిధ హోదాల్లో పదవులు కేటాయించారు. అందులో భాగంగా జిల్లా పంచాయతీ రాజ్ విభాగ కమిటీ ప్రెసిడెంట్‌గా సీహెచ్ చెన్నకేశవరెడ్డి, జనరల్ సెక్రటరీలుగా సి.జనార్ధన్‌రాజు, ఎస్.సెంథిల్ కుమార్, కె.వెంకటసుబ్బరాజు, డి.గోవర్ధన్‌రెడ్డి నియమితులయ్యారు. రైతు విభాగం కమిటీ అధ్యక్షుడిగా ఎస్.దయాకర్‌రెడ్డి, జనరల్ సెక్రటరీలుగా సి.గురవారెడ్డి, ఎస్.రామకృష్ణారెడ్డి, కె.మురళీ నాయుడు, పి.చంద్రశేఖర్ నాయుడు, జి.రాజేశ్వరరెడ్డి, మధుసూదన్‌రెడ్డిని నియమించారు. జిల్లా ఎస్సీ విభాగ కమిటీ అధ్యక్షుడిగా ఎన్.బాబు, జనరల్ సెక్రటరీలుగా పి.రమణయ్య, కె.వాణి, ఆర్.జస్టిన్ ఏ రాజు, ఎం.రఘురాం, ఎం.సురేష్, వై.మణి, వాసు నియమితులయ్యారు. జిల్లా ఎస్టీ విభాగ కమిటీ అధ్యక్షుడిగా డి.సుబ్రమణ్యం, జనరల్ సెక్రటరీలుగా ఎం.వెంకటాచలం, ఆర్.శ్రీనివాసులు, వై.ధనంజయులు, జి.వెంకటేశ్వర్లు, టి.చెన్నయ్య, పి.శ్రీనివాసమూర్తి, జిల్లా విద్యార్థి విభాగ కమిటీ ప్రెసిడెంట్‌గా ఓబుల్‌రెడ్డి, జనరల్ సెక్రటరీలుగా డి.యశ్వంత్, జి.సురేష్, ఏ.మణికంఠన్, హెచ్.పృథ్వీచంద్, బి.నిఖిల్ సాయిని నియమించారు. జిల్లా వాణిజ్య విభాగ కమిటీ ప్రెసిడెంట్‌గా పి.గుప్తా, జనరల్ సెక్రటరీలుగా ఎం.పెంచల్‌రెడ్డి, యూ.గురుమూర్తిరెడ్డి, వి.ఎబినేజర్ బాబు, ఎస్ఆర్‌బీ హరి, ఎస్కే మోహిన్ బాషా, వి.వేణుగోపాల్ ఉన్నారు. జిల్లా వికలాంగుల విభాగ కమిటీ ప్రెసిడెంట్‌గా సి.మోహన్, జనరల్ సెక్రటరీలుగా టి.మురళి, షేక్‌గాఫర్, ఎన్.గురవయ్య, ఖాదర్‌వలీ నియమితులయ్యారు. జిల్లా చేనేత విభాగ కమిటీ అధ్యక్షుడిగా కె.శివకుమార్, జనరల్ సెక్రటరీలుగా సి.జగదీశ్వరయ్య, సి.హరిబాబు, పృథ్వీ రవి, డి.భార్గవ్‌రామ్ ఉన్నారు. జిల్లా యువజన విభాగ కమిటీ అధ్యక్షుడిగా ఏ.అజయ్‌కుమార్, జనరల్ సెక్రటరీలు కె.గురవయ్య, పి.కిరణ్‌కుమార్‌రెడ్డి, ఏడీఆర్ సాయి, బి.శ్రీధర్‌రెడ్డి, కె.భగవాన్ అనుదీప్, సి.సాయిరెడ్డి, పి.కిరణ్‌కుమార్‌రెడ్డి నియమితులయ్యారు. జిల్లా సేవాదళ్ విభాగ కమిటీ అధ్యక్షుడిగా కె.ఢిల్లీబాబు, జనరల్ సెక్రటరీలుగా ఏ.సురేష్ కుమార్, ఎన్.రామ్‌గోపాల్‌రెడ్డి, వి.మురళీమోహన్‌రెడ్డి, పి.బాబుయాదవ్, ఆర్.ప్రసాద్‌నాయుడు, డి.సుధాకర్‌రెడ్డి ఉన్నారు. జిల్లా వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ విభాగ కమిటీ అధ్యక్షుడిగా ఏ.ఉపేంద్రరెడ్డి, జనరల్ సెక్రటరీలుగా కె.రమేష్, యూ.మునుస్వామిరెడ్డి, సి.బాబురెడ్డి ఎంపికయ్యారు. జిల్లా బీసీ విభాగ కమిటీ అధ్యక్షుడిగా పి.శివప్రసాద్ యాదవ్, జనరల్ సెక్రటరీలుగా జి.గోపీయాదవ్, ఏ.శంకర్, కె.వినోద్, సి.రమేష్ యాదవ్, సి.యుగంధర్, ఎం.మధుసూదన్ యాదవ్, పి.నరేష్ ఉన్నారు. జిల్లా క్రిస్టియన్ మైనారిటీ విభాగ కమిటీ అధ్యక్షుడిగా బీవీ పాల్‌రాజ్, జనరల్ సెక్రటరీలుగా బి.అరుణోదయ్‌కుమార్, వి.బాబు, కె.ముకుందా, వి.రాజమణి, జి.శ్రీనివాసులు, కేఎం. వర కళాచంద్ ఎంపికయ్యారు. జిల్లా సాంస్కృతిక విభాగ కమిటీ అధ్యక్షుడిగా కె.శాస్త్రిరాజు, జనరల్ సెక్రటరీలుగా ఓ.గురునాథం, ఏ.రుద్రయ్య, ఏ.మోహన్‌రావ్, బి.దామోదర్‌రెడ్డి ఉన్నారు. జిల్లా ఐటీ విభాగ కమిటీ అధ్యక్షుడిగా ఎం.మోహన్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా డి.చాంద్‌బాషా, సుధీర్‌కుమార్, జనరల్ సెక్రటరీలుగా సి.శివారెడ్డి, ఎస్.శేషం, బి.రంగయ్య ఉన్నారు. జిల్లా మహిళా విభాగ కమిటీ అధ్యక్షులుగా బి.మాధవి, జనరల్ సెక్రటరీలుగా జి.లత, ఆర్.దేవికా చౌదరి, బి.గీతా యాదవ్, కె.ధనలక్ష్మి, ఎస్కే మస్తానీ, ఎస్.బుద్ధాదేవమ్మ ఎంపికయ్యారు. జిల్లా మైనారిటీ విభాగ కమిటీ అధ్యక్షుడిగా ఎస్.మహ్మద్ రసూల్, జనరల్ సెక్రటరీలుగా పి.పరీద్, ఎస్. యస్దానీబాషా, చెన్నాబాషా, సుబుద్దీన్, ఎస్‌డీ ఫయాజ్ నియమితులయ్యారు.

క్లుప్తంగా

పౌష్టికాహారం తీసుకోవాలి

రాపూరు: టీబీ వ్యాధిగ్రస్తులు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం క్రమం తప్పకుండా తీసుకోవాలని వేపినాపి పీహెచ్‌సీ వైద్యుడు సూర్యధర్మేంద్ర అన్నారు. వేపినాపి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో టీబీ ఉన్న 23 మందికి మంగళవారం ప్రభుత్వం అందించిన పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

సురక్షతో సంపూర్ణ ఆరోగ్యం

దొరవారిసత్రం: జగనన్న ఆరోగ్య సురక్షతో పేదలకు సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని డీవీ సత్రం వైస్ ఎంపీపీ గోపాల్‌రెడ్డి అన్నారు. నెలబల్లిలోని సచివాయం ఆలయం ఆవరణలో మంగళవారం రెండో విడత జగనన్న ఆరోగ్య సు రక్ష కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓ రఘురామయ్య, సర్పంచ్ రామయ్య, వైద్యాధికారి చైతన్య, స్టీఫెన్ నవీన్, ద్రాక్షయణి పాల్గొన్నారు.

ఆక్రమణలు తొలగించండి

చిల్లకూరు: మండలంలోని పెంటపాడు రెవెన్యూ పరిధిలో ఉన్న ఎర్రగుంటకు సాగు నీరు అందించే ఒరవ కాలువ ఆక్రమణలను తొలగించాలని ఆయకట్టు రైతులు మంగళవారం నీటిపారుదల ఈఈ సురేష్‌బాబును కలసి వినతిపత్రం అందజేశారు. దీనిపై స్పందించిన ఈఈ మాట్లాడుతూ త్వరలో సర్వే చేయించి ఆక్రమణలను తొలగించేలా చర్యలు తీసుకుంటామన్నారు.

సన్మార్గంలో పయనించాలి

వెంకటగిరిరూరల్: గాంధీజీ సూచించిన సన్మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించాలని వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ జి ఢిల్లీబాబు పేర్కొన్నారు. గాంధీ వర్ధంతి పురస్కరించుకుని వెలమపాళెంలోని మహాత్మగాంధీ విగ్రహం వద్ద వర్ధంతి జరిపారు. జిల్లా వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ పఠాన్‌ఖాన్, తాజ్‌ఉద్దీన్, హనుమంతు, అనంతకుమార్, మునిరాజా, బాబావలి, విజయ్ పాల్గొన్నారు.

నియమాలు పాటించాలి

గూడూరురూరల్: వాహన చోదకులు భద్రత నియమాలను కచ్చితంగా పాటించి ప్రమాదాలు నివారించాలని సీఐ వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. నారాయణ ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం అవగాహన కార్యక్రమాన్నినిర్వహించారు. ఎంవీఐ సునీల్ పాల్గొన్నారు.

మహిళాభ్యున్నతికి జగనన్న కృషి

రాపూరు: మహిళల అభ్యున్నతికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎనలేని కృషి చేస్తున్నారని వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలో 244 మంది పొదుపు మహిళలకు స్త్రీనిధి ద్వారా రూ.6,35,758 రుణం, 758 స్వయం సహాయక సంఘాల్లోని 8,052 మంది సభ్యులకు నాలుగో విడత వైఎస్ ఆసరా నిధులు రూ 4.95 కోట్ల మెగా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నిరంతరం పేద ప్రజల అభ్యున్నతి గురించి ఆలోచిస్తుంటారని చెప్పారు. ప్రతి బిడ్డకూ ఉత్తమ విద్య అందించాలన్న లక్ష్యంతో నాడు–నేడు పథకం ద్వారా పాఠశాలలు అభివృద్ధి చేశారన్నారు. పేద విద్యార్థుల సంక్షేమం కోసం అమ్మఒడి పథకం ద్వారా వారి తల్లుల ఖాతాల్లో ఏటా రూ.15 వేలు జమ చేస్తున్నారని తెలిపారు. ఉన్నత చదువులు చదివే వారికి విద్యాదీవెన తదితర పథకం అమలు చేస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో మహిళలంతా సంతోషంగా ఉంటే రాష్ట్ర సుభిక్షంగా ఉంటుందని భావించిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అన్ని రంగాల్లో వారికి పెద్దపీట వేస్తున్నారన్నారు. మహిళలు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వెంటే ఉన్నారని, రానున్న ఎన్నికల్లో ఆయన్ని మరోసారి సీఎం చేయాలని భావిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పీ మధుసూదన్ రెడ్డి, ఎన్ సురేష్‌రెడ్డి, పీ దయాకర్ రెడ్డి, నారాయణరెడ్డి, ఎన్ రవీంద్రారెడ్డి, కే మధుసూదన్‌రెడ్డి, మధురెడ్డి, లీలామోహన్‌రెడ్డి, వెంకటసుబ్బయ్య, గని, ఎంపీటీసీ సభ్యుడు బుజ్జిరెడ్డి, సర్పంచ్ జయమ్మ పాల్గొన్నారు.



వైఎస్సార్ ఆసరా మెగా చెక్కు అందజేస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి



పొదుపు మహిళలతో నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

టేబుల్ టెన్నిస్ జట్టుకు శిక్షణ

కోట: జేఎన్‌టీయూఏ టేబుల్ టెన్నిస్ జట్టుకు విద్యానగర్ ఎన్‌బీకేఆర్ ఐఎస్టీలో మూడురోజుల పాటు కోచింగ్ క్యాంప్ నిర్వహించినట్లు కళాశాల డైరెక్టర్ విజయకుమార్‌రెడ్డి, పీడీ మల్లికార్జున్‌రెడ్డి కళాశాలలో తెలిపారు. మంగళవారం వారు మాట్లాడుతూ సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ టేబుల్ టెన్నిస్ జట్టుకు కడప నుంచి మోహన్‌రెడ్డి, ఎ ప్రాయిమ్, రాజంపేట నుంచి సాయికృష్ణ, కేవీ సాయికృష్ణారెడ్డి, జేఎన్‌టీయూఏ నుంచి ఎస్‌వీఎస్ సాయికృష్ణారెడ్డి ఎంపికయ్యారు. వీరికి కళాశాలలో శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. వీరు ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి తమిళనాడు కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ, చెన్నైలో జరిగే సౌత్‌జోన్ అంతర విశ్వవిద్యాలయాల పురుషుల టేబుల్ టెన్నిస్ పోటీల్లో పాల్గొంటారన్నారు. అసిస్టెంట్ పీడీలు శోభారాణి, రాము పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి

సూళ్లూరుపేట: మున్సిపాలిటీలో ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ డీ శ్రీమంత్ రెడ్డి తెలిపారు. మంగళవారం పట్టణంలోని స్త్రీ స్వశక్తి భవన్‌లో మంగళవారం సూళ్లూరుపేట మున్సిపల్ 2024–25 బడ్జెట్ సమావేశం నిర్వహించారు. తొలుత చైర్మన్ శ్రీమంత్‌రెడ్డి బడ్జెట్ కాపీని చదివి వినిపించారు. 2023–24 బడ్జెట్ ప్రారంభ నిల్వ కింద రూ.4.50 కోట్లు చూపించారు. 2024–25 ఆర్థిక సంవత్సరానికి రూ.24 కోట్లతో బడ్జెట్‌ను ప్రవేశపెట్టి అందులోని అంశాలను చదివి వినిపించారు. ఇందులో కోతులను పట్టేందుకు రూ.3 లక్షలు కేటాయించడంతో దీనిపై స్వపక్షంలోని సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎన్‌వీఆర్ థియేటర్ వద్ద కల్వర్టు ప్రమాదకరంగా ఉందని, వెంటనే దాన్ని నిర్మించాలని కోరారు. అలాగే బాపూజీ కాలనీలో వీధిలైట్లు లేక ఇబ్బందులు పడుతున్నామని వైస్ చైర్మన్ పోలూరు పద్మా మిలన్ చెప్పారు. దీనిపై స్పందించిన చైర్మన్ మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో మున్సిపాలిటీలోని అన్ని రోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణానికి ప్రణాళిక తయారు చేశామని తెలిపారు. ఈకార్యక్రమంలో కమిషనర్ నరేంద్రకుమార్, వైస్ చైర్మన్ చిన్ని సత్యనారాయణ, కౌన్సిలర్లు ఎం రామకృష్ణారెడ్డి, పీ మునిప్రసాద్, పీ విజయలక్ష్మి, ఎస్ సౌజన్య, యామరమ్య, టీ సుశీల, పీ లక్ష్మీదేవి, కే లక్ష్మి, షేక్ జబీనా, మునీంద్ర, ఎన్ చిట్టిబాబు, శేషారెడ్డి, జనార్ధన్, మహేష్, మునస్వామి, కోఆప్షన్ సభ్యులు కే బాబూరావు, కే సునీల్‌రెడ్డి, ఎస్‌డీ ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

కమిషనర్‌కు సన్మానం : మున్సిపల్ కమిషనర్ నరేంద్రకుమార్‌కు నెల్లూరు కార్పొరేషన్ సూపరింటెండెంట్‌గా బదిలీ కావడంతో ఆయన్ని కౌన్సిల్ సభ్యులు, కార్యాలయ సిబ్బంది ఘనంగా సత్కరించారు.

కండలేరు విద్యార్థినుల ప్రతిభ

రాపూరు: మండలంలోని కండలేరు గురుకుల పాఠశాల విద్యార్థినులు నియోజకవర్గ స్థాయి ఆడుదాం ఆంధ్రా పోటీల్లో కబడ్డీ, ఖోఖో క్రీడల్లో ప్రథమస్థానం సాధించినట్లు ఆ పాఠశాల ప్రిన్సిపల్ భారతి తెలిపారు. గురుకుల పాఠశాలలో మంగళవారం విజేతలకు అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఖోఖో విజేతలు శ్రీలక్ష్మి, వెంకటకావ్య, వైష్ణవి, సంకీర్తన, స్ఫూర్తి, జయంతి, సునంద, ప్రణతి, కీర్తి, తేజస్విని, కబడ్డీ విజేతలు విక్టోరియా, హాజీరా, లక్ష్మీప్రసన్న, బ్రహ్మేశ్వరి, పవిత్ర, ఉమ, అశ్విని, శ్రీరేఖను ఉపాధ్యాయులు, వైఎస్సార్‌సీపీ నాయకులు రమణారెడ్డి అభినందించారు.

అన్నపూర్ణే.. సదాపూర్ణే

పట్టెడన్నం పెట్టి ఆకలి తీర్చితే పుణ్యం వస్తుంది.. ఆ అన్నం వీధిలో పెట్టడమెందుకని భావించారు ఆ దాతలు. ఓ భవనం కట్టి అందులో కూర్చోబెట్టి భోజనం పెట్టాలని తలిచారు. అధునాతన అన్నదాన భవనం నిర్మించారు.

చిల్లకూరు: చిట్టమూరు మండలంలోని మల్లాం గ్రామంలో ఉన్న శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో నిత్యాన్న దానం చేసేందుకు అవసరమైన భవనాన్ని గ్రామానికి చెందిన డీ శేషురెడ్డి కుటుంబ సభ్యులు తమ తండ్రి డీ హనుమంతరామిరెడ్డి జ్ఞాపకార్థం నిర్మించారు. ఈ భవనాన్ని రూ.70 లక్షల వ్యయంతో అధునాతనంగా ఒకేసారి 200 మంది కూర్చుని భోజనం చేసేలా నిర్మించారు. దీన్ని ఇటీవల టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి ప్రారంభించారు. ఆ సందర్భంగా దాత కుటుంబసభ్యులతోపాటు ఆలయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, నేతలు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. అన్నదాన భవనం ప్రారంభించి, అన్నదానం కార్యక్రమాన్ని ఆయన చేతులు మీదుగా చేపట్టారు. అనంతరం వైవీ సుబ్బారెడ్డి ఆలయ విశిష్టత గురించి, అడిగి తెలుసుకుని, ఆలయాభివృద్ధికి తన వంతు సహకారం కూడా అందిస్తామని హామీ ఇచ్చారు. భక్తులకు అధునాతనంగా అన్న ప్రసాద భవనం నిర్మించడం సంతోషంగా ఉందని వైఎస్సార్ కుటుంబంతో తమకున్న అనుబంధంతోనే అన్నప్రసాద భవనం ప్రారంభోత్సవానికి వైవీ సుబ్బారెడ్డిని ఆహ్వానించామని దాత డీ శేషురెడ్డి తెలిపారు.



సుబ్రహ్మణ్యస్వామివారి చిత్రపటం అందుకుంటున్న వైవీ సుబ్బారెడ్డి

భక్తులకు ఇబ్బందులు లేకుండా..

బ్రహ్మోత్సవాల్లో లక్షలాదిగా విచ్చేసే భక్తులు ఆరుబయట భోజనం చేయాల్సి వస్తుందని, ఆ ఇబ్బందిని తొలగించాలని భావించి 200 మంది భక్తులు ఒకేసారి భోజనం చేసేలా భవనాన్ని నిర్మించినట్లు దాత డీ శేషురెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ గురుమూర్తి, నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్, స్విమ్స్ అడ్వయిజరీ కమిటీ సభ్యులు బీ శ్వేత, ఎన్‌డీసీసీబీ చైర్మన్ సత్యనారాయణరెడ్డి, ఆలయ చైర్మన సాయికుమార్‌రెడ్డి, దాతలు డీ శేషురెడ్డి, రామరాఘవరెడ్డి, రామలింగారెడ్డి పాల్గొన్నారు.

విజేతలకు అభినందన

సూళ్లూరుపేట: ఆడుదాం ఆంధ్రా క్రికెట్ నియోజకవర్గ స్థాయి పోటీల్లో విజయం సాధించిన సూళ్లూరుపేట జట్టును మంగళవారం మున్సిపల్ పాలకవర్గం అభినందించింది. మున్సిపల్ చైర్మన్ శ్రీమంత్‌రెడ్డి, వైస్ చైర్మన్లు పద్మామిలన్, చిన్ని సత్యనారాయణ కౌన్సిలర్లు తదితరులు క్రీడాకారులను అభినందించారు.

కండలేరులో 12.002 టీఎంసీల నీరు

రాపూరు: కండలేరు జలాశయంలో మంగళవారం నాటికి 12.002 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. హెడ్‌రెగ్యులేటర్ నుంచి సత్యసాయిగంగ కాలువకు 210 క్యూసెక్కులు, పిన్నేరువాగుకు 5, మొదటి బ్రాంచ్ కెనాల్‌కు 5, లోలెవల్ కాలువకు 360 క్యూసెక్కులు విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు.

తెల్లరాయి తవ్వకాలు అడ్డుకున్న గ్రామస్తులు

గూడూరురూరల్: మేకనూరు సమీపంలో ప్రభుత్వ భూముల్లో కొంత మంది అక్రమంగా తెల్లరాయి తవ్వకాలు చేపడుతున్నారని తెలుసుకున్న స్థానికులు మంగళవారం అడ్డుకున్నారు. గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలోని ప్రభుత్వ భూముల్లో తెల్లరాయిని కొంతమంది అక్రమంగా తరలించి సొమ్ము చేసుకుంటున్నారన్నారు.

ఈ-క్రాప్ నమోదు తప్పనిసరి

రాపూరు: రైతులు తాము సాగు చేస్తున్న పంటలకు తప్పనిసరిగా ఈ-క్రాప్ నమోదు చేయించుకోవాలని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సుబ్బారెడ్డి అన్నారు. ఆర్బీకేలో నిమ్మ రైతులకు శిక్షణ నిర్వహించారు. శాస్త్రవేత గోవిందరాజులు, ఏడీ ఆనందరావు పాల్గొన్నారు.

కోడి పందెం రాయుళ్ల అరెస్టు

దొరవారిసత్రం: కల్లూరు అటవీ ప్రాంతంలో కోడి పందెం ఆడుతున్న నలుగురిని మంగళవారం అరెస్టు చేసినట్లు ఎస్ఐ తిరుమలరావు తెలిపారు. రహస్య సమాచారంతో కోడిపందెం స్థావరంపై పోలీసులు దాడులు చేశారు. ఈ దాడుల్లో నలుగురు కోడి పందెం నిర్వాహకులను అదుపులోకి తీసుకుని, మూడు పందెం కోళ్లు, రూ.25 వేలు నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

సుందరంగా తీర్చిదిద్దండి

గూడూరురూరల్: పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని కొత్త మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లుకు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్‌పర్సన్ పొణకా దేవసేనమ్మ సూచించారు. గూడూరు మున్సిపల్ కమిషనర్‌గా మంగళవారం బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వర్లును ఆమె మర్యాద పూర్వకంగా కలిశారు.

సహకార నేస్తం అద్భుత పథకం

వెంకటగిరిరూరల్: జిల్లా కో- ఆపరేటివ్ బ్యాంకుల్లో ఖాతాదారులకు సౌకర్యార్థం అమలు చేస్తున్న సహకారనేస్తం పథకం అద్భుతమైన పథకమని నెల్లూరుజిల్లా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు సీఈఓ శ్రీనివాసరావు పేర్కొన్నారు. పట్టణంలోని జిల్లా కో- ఆపరేటివ్ బ్యాంకును మంగళవారం సందర్శించారు. రికార్డులను పరిశీలించి సిబ్బంది, సొసైటీ సీఈఓతో సమావేశం నిర్వహించారు. జనరల్ మేనేజర్ వై సరిత, ఏజీఎం చంద్రశేఖర్, మేనేజర్ టి రాజ పాల్గొన్నారు.

అభివృద్ధిపై సమీక్ష

కోట: మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ దాసరి అంజమ్మ అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో సభ్యులు అభివృద్ధిపై సమీక్షించారు. ఎంపీడీఓ భవానీ, ఏఓ నిరంజన్, ఎంపీటీసీ సభ్యుడు మొబీన్, తహసీల్దార్ పద్మావతి, జెడ్పీటీసీ సభ్యుడు కోటయ్య, వైస్ ఎంపీపీలు సౌజన్య, శేషయ్య పాల్గొన్నారు.

వేరుశనగ ఆధారిత ఉత్పత్తులతో ఆదాయం

చిల్లకూరు: వేరుశనగ పప్పు ఆధారిత ఉత్పత్తులతో అధిక ఆదాయం పొందవచ్చని వెంకటగిరి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త విజయశ్రీ తెలిపారు. తమ్మినపట్నంలో మంగళవారం అదానీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు వేరుశనగ ఉత్పత్తుల తయారీపై అవగాహన కల్పించారు. డాక్టర్ సెల్వరాజ్, షేక్ షాహుల్ హమీద్ పాల్గొన్నారు.

పనులు ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలి

చిల్లకూరు: ఉపాధి హామీ పథకం పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలని డ్వామా తిరుపతి జిల్లా పీడీ శ్రీనివాసప్రసాద్ సూచించారు. కమ్మవారిపాళెం పంచాయతీలో జరుగుతున్న ఉపాధి పనులను మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.

లక్ష్యాలు సాధించాలి

గూడూరురూరల్: ఉమ్మడి జిల్లాలోని సహకార బ్యాంకుల పరిధిలో రుణ బకాయిల వసూళ్ల లక్ష్యాలను సాధించాలని ఎన్‌డీసీసీబీ సీఈఓ శ్రీనివాసరావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం అధికారులతో సమావేశం నిర్వహించారు. జీఎం సరిత, డీజీఎంలు నాగేంద్రకుమారి, దయాకరరెడ్డి, మదుసూదన్ పాల్గొన్నారు.

ఉపాధితో జీవన ప్రమాణాలు మెరుగు

ఓజిలి: ఉపాధి హామీతో పేదల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని డ్వామా పీడీ శ్రీనివాసప్రసాద్ అన్నారు. మంగళవారం ఎస్‌ఆర్‌ఈజీఎస్ కార్యాలయ ఆవరణలో సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. పీడీ మాట్లాడుతూ 2022 ఏప్రిల్ నుంచి 2023 మార్చి 31వ తేదీ వరకు మండలంలో రూ.11.31 కోట్లతో పనులు చేశామన్నారు. మండలంలో ఉపాధి పనులు ఎంతో చక్కగా జరిగాయన్నారు. చిన్న, చిన్న పొరపాట్లు కారణంగా రూ.1.60 లక్షలు మాత్ర మే అపరాధ రుసుము సిబ్బంది నుంచి రికవరీ చేశామన్నారు. అంబుడ్స్‌మెన్ నారసనాయుడు, భాగ్యలక్ష్మి, ఏపీడీ రవికుమార్‌నాయుడు, ఎంపీడీఓ రజనీకాంత్, ఏపీఓ ఉషారాణి పాల్గొన్నారు.

నేదురుమల్లితో ఎమ్మెల్యే కిలివేటి భేటీ

వెంకటగిరిరూరల్: వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డిని సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మంగళవారం వెంకటగిరిలో కలిశారు. నేదురుమల్లి నివాసంలో ఆయన్ని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం కొంతసేపు ఏకాంతంగా రాజకీయ అంశాలపై చర్చించుకున్నారు.



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము, తిరుపతి జిల్లా

ఆర్.సి.జి4/188/2024. తేది.30.01.2024.

ఫారం నంబరు. 6 (ఎ)

2013వ సంవత్సరం 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునః స్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 11(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్ 19 సబ్ రూల్ (1) ననుసరించి.

ప్రాథమిక ప్రకటన

ఈ దిగువన ఉదహరించిన షెడ్యూలు దాఖలా భూములకు ప్రజా ప్రయోజనమునకై అనగా తిరుపతి జిల్లా, డక్కిలి మండలం, **కుప్పాయపాళెం గ్రామ పరిధిలో కి.మీ. 314.400 నుండి 315.400 వరకు** నూతనముగా నిర్మించు **నడికుడి-శ్రీకాళహస్తి నూతన రైల్వే బి.జి. లైన్ నిర్మాణం కొరకు** భూమి కావలయునని రైల్వే శాఖ, డిప్యూటీ ఛీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ (కంట్రక్షన్) వరల్డ్‌క్లాసు స్టేషన్ ప్రాజెక్టు, సికింద్రాబాద్ వారు కోరినందున 2013వ సంవత్సరం, 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునః స్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 11(1) నిబంధనలను అనుసరించి ఇందుకు సంబందించిన యావన్మందికి ఇందు మూలముగా నోటీసు జరీచేయడమైనది.

ఈ భూసేకరణ వలన నిర్వాసితులైన కుటుంబములు ఏమియు లేవు.

జిల్లా కలెక్టరు, తిరుపతి వారు పైన పేర్కొనిన చట్టములోని సెక్షన్ 12 క్రింద ఇవ్వబడిన అధికారములు వినియోగించి రెవిన్యూ డివిజనల్ అధికారి, గూడూరు వారికి వారి సిబ్బంది మరియు పనివారలకు ఆ భూములు భూసేకరణ పై సెక్షన్ క్రింద ఇవ్వబడిన అధికారములను వినియోగించుటకు అధికారము ఇవ్వబడినది.

పై చట్టములోని సెక్షన్ 11(4) ననుసరించి, ఈ ప్రాథమిక ప్రకటన వెలువడిన తేది నుండి శ్రీయుత జిల్లా కలెక్టరు, తిరుపతి / రెవిన్యూ డివిజనల్ అధికారి, గూడూరు వారి ముందుస్తు అనుమతి లేనిదే ఏ వ్యక్తి ప్రకటనలో తెలిపిన భూమిని ఏ విధమైన అమ్మకము/కొనుగోలు (క్రయ, విక్రయములు) లేదా ఏ విధమైన లావాదేవీలు జరపరాదని తెలియజేయడమైనది.

పై చట్టములోని సెక్షన్ 15 ననుసరించి భూసేకరణపై ఏమైనా అభ్యంతరములు/ఆక్షేపణలు ఉన్నయెడల సబంధించిన వ్యక్తి/వ్యక్తులు ఈ ప్రకటనలు ప్రచురించబడిన తేది నుండి 60 (అరువది) దినములలోగా జిల్లా కలెక్టరు, తిరుపతి / రెవిన్యూ డివిజనల్ అధికారి, గూడూరు వారి ఎదుట అభ్యర్థనలు దాఖలు చేసుకొనవచ్చును.

షెడ్యూలు

జిల్లా :- తిరుపతి **మండలం :- డక్కిలి** **గ్రామము - కుప్పాయపాళెం**

వరుస సంఖ్య	సర్వే నెంబర్ సబ్ డివిజన్ నెంబర్	మొత్తం విస్తీర్ణం ఎ.సెం	భూసేకరణ క్రింద విస్తీర్ణం ఎ.సెం	భూ స్థితి	సంబంధిత ఆసామి పేరు, పట్టాదారు పేరు మరియు అనుభవదారుని పేరు	సరిహద్దులు				చెట్లు మరియు కట్టడముల వివరములు
						ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	
1	86-2 (సర్వేనెంబర్ 86 నుండి విభజించ బడినది)	9.61	1.84	మెట్ట	పులకంటి అంకమ్మ భర్త ఈశ్వరయ్య	16	84	17	వెంబులూరు గ్రామం	దానిమ్మ-146 వేపపెద్దవి-2 వేపచిన్నవి-6 సుబాబుల్-1 బావి-1
					పులకంటి రత్నమ్మ భర్త వెంకటేశ్వర్లు	16	84	17	వెంబులూరు గ్రామం	బోరు-1
					వేముల మాధవి భర్త రవి	16	84	17	వెంబులూరు గ్రామం	తాటిపెద్దవి-3 దిరసన-1 నిమ్మచిన్నవి-6
2	82-3 (సర్వే నెంబర్ 82 నుండి విభజించబడినది)	0.25	0.01	మెట్ట	నీలకంటం సాలమ్మ భర్త వెంకటయ్య	83	88	88	81	బీడు
3	83-5 (సర్వే నెంబర్ 83-1 నుండి విభజించబడినది)	0.25	0.06	మెట్ట	పులకంటి పోలయ్య తండ్రి పెంచలయ్య	84	82	88	వెలంపల్లి గ్రామం	బీడు
4	83-7 (సర్వే నెంబర్ 83-3 నుండి విభజించబడినది)	0.25	0.21	మెట్ట	తంబిశెట్టి పెంచలయ్య తండ్రి పోలయ్య	84	82	88	వెలంపల్లి గ్రామం	బీడు
5	88-4 (సర్వేనెంబర్ 88-2నుండి విభజించ బడినది)	3.75	3.64	మెట్ట	1.తంబిశెట్టి రామమ్మ భర్త పొట్టెయ్య 2.తిరుపతి అంకయ్య తండ్రి పెంచలయ్య 3.పులకంటి నారయ్య తండ్రి రామయ్య	85	97	89	82	బీడు
6	96-3 (సర్వేనెంబర్ 96-1నుండి విభజించ బడినది)	9.70	0.89	మెట్ట	1.ఇలగనూరు నారమ్మ భర్త వీరయ్య 2.నీలకంటం పెదకలికయ్య 3.ఇలగనూరు చినబక్కయ్య 4.ఇలగనూరు కొక్కయ్య 5.కిరీటం అల్లెయ్య 6.నీలకంటం సాలమ్మ భర్త వెంకటయ్య 7.నీలకంటం చినకలికయ్య 8.నీలకంటం నాగేష్ 9.నీలకంటం రాజారావు 10.నీలకంటం కాటయ్య 11.నీలకంటం సుబ్బయ్య 12.గుదుగూరు పోలయ్య 13.నీలకంటం గురవయ్య 14.పులకంటి కమలమ్మ భర్త వెంకటపతి	88	98	95	97	బీడు
7	97-4 (సర్వే నెంబర్ 97-2 నుండి విభజించ బడినది)	9.50	2.18	మెట్ట	1.తంబిశెట్టి పెంచలయ్య తండ్రి పోలయ్య 2.పులకంటి పోలయ్య 3.నీలకంటం పెదమస్తాన్ 4.బోసి చిన్నయ్య తండ్రి బంగారయ్య 5.తంబిశెట్టి ఈశ్వరయ్య తండ్రి తిరిపాలయ్య 6.దేరంగుల పోలయ్య 7.దేరంగుల కాటమ్మ భర్త చిన్నయ్య 8.పులకంటి తిమ్మయ్య 9.పులకంటి వెంకటయ్య 10.నీలకంటం పెంచలమ్మ భర్త వెంకటయ్య 11.పులకంటి అంకమ్మ 12.పులకంటి పోలయ్య తండ్రి వెంకటపతి 13.పులకంటి సుబ్రహ్మణ్యం 14.తంబిశెట్టి ఈశ్వరయ్య తండ్రి బిత్తరయ్య 15.పులకంటి కమలమ్మ భర్త వెంకటపతి 16.ఇలగనూరు వెంకటమ్మ భర్త కోటయ్య 17.ఆదూరి చిన్నయ్య 18.ఇలగనూరు బుడ్డయ్య 19.యాలపల్లి ఈశ్వరయ్య	88	79	96	80	బీడు
8	98-2 (సర్వే నెంబర్ 98 నుండి విభజించ బడినది)	10.02	3.25	మెట్ట	1.ఇలగనూరు మస్తానయ్య 2.ఇలగనూరు పుల్లయ్య 3.ఇలగనూరు వెంకటయ్య 4.నావూరు చినస్వామి 5.తమ్మిశెట్టి ఈశ్వరయ్య తండ్రి కర్రెయ్య 6.నావూరు బక్కయ్య 7.నావూరు భీమయ్య 8.శ్రీరాం పాపయ్య 9.నల్లగుండ్ల పెదఈశ్వరయ్య 10.శ్రీరాం ఈశ్వరయ్య 11.బండి నరసయ్య 12.పులకంటి పాపయ్య తండ్రి పెంచలయ్య 13.పులకంటి వెంకటసుబ్బయ్య 14.తంబిశెట్టి పోలయ్య తండ్రి పిచ్చయ్య	96	77	99	79	బీడు
9	102-3 (సర్వే నెంబర్ 102-1 నుండి విభజించ బడినది)	9.70	2.27	మెట్ట	1.నీలకంటం సాలమ్మ భర్త వెంకటయ్య 2.రామాబత్తిన తిరిపాలు 3.కిరీటం అల్లెయ్య 4.నీలకంటం నగేష్ 5.నీలకంటం కోటేశ్వరరావు తండ్రి కాటయ్య 6.నీలపనేని సుబ్బరాయుడు	99	77	101	103	బీడు
10	103-1	9.70	0.90	మెట్ట	1.నీలపనేని సుబ్బారాయుడు 2.నల్లగుండ్ల గుండయ్య 3.కర్రెద్దుల పండయ్య 4.పంచేటి రామయ్య 5.జడపల్లి ఈశ్వరయ్య తండ్రి జంగయ్య 6.రామాబత్తిన తిరిపాలు 7.నద్దికూటి చిన్నయ్య 8.రామాబత్తిన ఈశ్వరయ్య 9.పంచేటి శంకరయ్య 10.నల్లగుండ్ల పెదఈశ్వరయ్య తండ్రి పాపయ్య 11.నల్లగుండ్ల పాపయ్య 12.నీలకంటం పెదకలికయ్య	98	77	102	78	బీడు
	మొత్తము		15.25							

తహసిల్దారు, డక్కిలి. **రెవెన్యూ డివిజనల్ అధికారి, గూడూరు.** **జిల్లా కలెక్టరు, తిరుపతి.**